సబ్‌లెఫ్టినెంట్ జనరల్‌గా ఆకాశ్

పూర్వ విద్యార్థి ఆకాశ్‌ను సత్కరిస్తున్న పాఠశాల యాజమాన్యం

పెనుబల్లి, డిసెంబ ర్ 9: తూర్పు నౌకదళంలో సబ్‌లెఫ్టినెంట్ జనరల్‌గా ఎంపికైన బాలాజీ పాఠశాల పూర్వవిద్యార్థి పెద్దపోలు ఆకాశ్‌ను సోమవారం కల్లూరులో పాఠశాల యాజమాన్యం సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వలసాని బాలాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే విజయం వరిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ఆకాశ్‌ను ఆదర్శంగా తీసుకొని గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆకాశ్ మాట్లాడుతూ తన విజయానికి పునాది బాలాజీ స్కూల్ అని, తనను అన్ని విషయాలలో స్కూల్ ఉపాధ్యాయులు ప్రోత్సహించే వారని తెలిపారు. అనంతరం పాఠశాల యజమాన్యం ఆకాశ్‌ను శాలువా, మెమోంటోతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కే.నరేంద్రకుమార్, సీహెచ్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల అరెస్టు

ఆశ కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 9: ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి వెళ్తున్నారనే నేపంతో సోమవారం 15 మంది ఆశాకార్యకర్తలను ఎస్సై వెంకటేశ్ ముందస్తుగా అరెస్టు చేసి బైండోవర్ చేశారు. ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేయడం సమంజసం కాదని సీఐటీయూ మండల ఆర్గనైజర్ సగ్గర్తి సంజీవరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ఖండించారు. అరెస్టు చేసిన వారిలో ఆశాకర్యకర్తల మండల అధ్యక్షురాలు గరికపాటి ఏసుమనీ, కార్యదర్శి సుధారాణి, వెంకటనర్సమ్మ, హైమావతి, ధనలక్ష్మి, సుజాత, ముత్యాలు, విజయ, కోటమ్మ, వెంకట్రావమ్మ, మాణిక్యం, కొండమ్మ, సునీత, కమలమ్మ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు నిరసనగా మానవహారం

ఎర్రుపాలెం, డిసెంబర్ 9: హైదరాబాద్ వెళ్లే ఆశకార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఆశాకార్యకర్తల అరెస్టుకు నిరసనగా సోమవారం రాత్రి ఎర్రుపాలెంలో మానవహారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఎస్సై వెంకటేశ్ ఆశ కార్యకర్తలను అరెస్టు చేసి అర్ధరాత్రి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సమంజసం కాదన్నారు.

న్యూలిటిల్ ఫ్లవర్ కాలేజీకి ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్

ఎన్‌సీసీ సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

వైరాటౌన్, డిసెంబర్ 9: ఎన్‌సీసీ హెడ్‌క్వార్టర్ న్యూఢిల్లీ వారు వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్‌కు అనుమతి పొందారు. వైరా డివిజన్‌లో జూనియర్ కళాశాల స్థాయిలో ఎన్‌సీసీ బీ అనుమతి పొందిన ఏకైక విద్యా సంస్థ అని కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేశ్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ అన్నారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎన్‌సీసీ శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి, దేశరక్షణ, జాతీయతా భావం, సామాజిక సేవ వంటి మంచి లక్షణాలు అలవడటమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాల్లో 5శాతం ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఎన్‌సీసీ ట్రైనర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

యాంత్రీకరణపై రైతులకు అవగాహన

ప్రదర్శనలో పాల్గొన్న డీజీఎం, మేనేజర్, రైతులు

కూసుమంచి (నేలకొండపల్లి), డిసెంబర్ 9: మండలంలోని రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో యాత్రీకరణపై రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని కొత్తూరు, మంద్రాజుపల్లి గ్రామాల్లో విత్తనాలు నాటే యంత్రం, చెరుకు కొట్టే యంత్రాలను క్షేత్ర స్థాయిలో ప్రదర్శన నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ కోటయ్య ఆధ్వర్యంలో కేన్ డీజీఎం అప్పారావు మెనేజర్ రామారావు రైతులకు పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా కోయంబత్తూర్ నుంచి కొనుగోలు చేసిన యంత్రం సీడ్లింగ్ ప్లాంటర్ సహాయంతో దూరపు చాళ్ల పద్ధతిలో విత్తనాన్ని నాటే విధానాన్ని బోదులబండకు చెందిన కోటయ్య చెరుకు తోటలో ప్రదర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, ఫ్యాక్టరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో యూటీఎఫ్ జిల్లా మహాసభలు

బోనకల్లు, డిసెంబర్ 9: ఈ నెల 14, 15 తేదీల్లో సత్తుపల్లిలో జరుగనున్న జిల్లా మహాసభల పోస్టర్లను సోమవారం బోనకల్లులో యూటీఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సద్దా బాబు, సునీల్‌కుమార్, గుగులోత్ రామకృష్ణ, గోపాలరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రేపు కార్గో పార్సిళ్ల వేలం

ఖమ్మం, డిసెంబర్ 9 : ఖమ్మం డిపో పరిధిలోని ఖమ్మం బస్టాండ్‌లో కార్గో అండ్ పార్సిల్ సర్వీస్ విభాగానికి సంబంధించి వినియోగదారులు తీసుకెళ్లని పాత పార్సిళ్లను బుధవారం ఉదయం 11గంటలకు ఖమ్మం కొత్త బస్టాండ్ ఆవరణంలో వేలం వేయనట్లు ఏటీఎం ఖమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల లాజిస్టిక్ మేనేజర్ రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు. లాజిస్టిక్ ఆఫీస్ పరిధిలోని పెండింగ్ పార్సిళ్ల క్లియరెన్స్ కోసం వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో యాప్ సర్వే ప్రధానం

మధిర రూరల్: సర్వేను పరిశీలిస్తున్న డీపీవో, తిరుమలాయపాలెం: సర్వేను తనిఖీ చేసిన ఆర్డీవో నర్సింహారావు, కూసుమంచి: ఫొటో తీస్తున్న తహసీల్దార్ కరుణశ్రీ

అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కృష్ణవేణి

కూసుమంచి, డిసెంబర్ 9: ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వ తీసుకొచ్చిన యాప్ ద్వారా మాత్రమే లబ్ధిదారుల ఎంపిక చేయాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కృష్ణవేణి అన్నారు. మండలంలోని పాలేరులో ఇందరిమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సర్వేను తహసీల్దార్ కరుణశ్రీతో కలిసి సోమవారం పరిశీలించారు. గ్రామాల్లో ప్రతీ ఇంటికెళ్లి ఫొటోలను తీసి యాప్‌లో డౌన్ లోడ్ చేయాలని సూచించారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజాపాలన దరఖాస్తుల రసీదులు చూపెట్టాలన్నారు.

ఇందిరమ్మ యాప్ సర్వే పరిశీలన

మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ జరుగుతున్న తీరును స్పెషలాఫీసర్ డిప్యూటీ కలెక్టర్ రమేశ్ సోమవారం పరిశీలించారు. 41గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న సర్వే తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీళ్లచెరువులో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు.

మధిర మండలంలో డీపీవో

మధిర రూరల్, డిసెంబర్ 9: మండలంలోని దెందుకూరు గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సోమవారం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపికను పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక చేసి యాప్ ద్వారా నివేదికను పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీవో టీవీఎల్ శాస్త్రి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు, అంగన్‌వాడీ టీచర్ సావిత్రి, కృపమ్మ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం మండలంలో..

ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలించిన డీపీవో

ఎర్రుపాలెం, డిసెంబర్ 9: మండలంలోని జమలాపురం, కండ్రిక గ్రామపంచాయతీల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి సర్వేను సోమవారం డీపీవో ఆశాలత పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం ఉషాశారద, ఎంపీడీవో బీ సురేందర్, ఎంపీవో శ్రీలక్ష్మి, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం మండలంలో..

తిరుమలాయపాలెం, డిసెంబర్ 9: మండలంలోని తిరుమలాయపాలెం, పిండిప్రోలులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేను సోమవారం ఆర్డీవో నర్సింహారావు తనిఖీ చేశారు. దరఖాస్తుదారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో శిలార్ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 9: మున్సిపాలిటీలోని 23 వార్డులో 24మందితో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సోమవారం ప్రారంభించారు. మొత్తం 6,322మంది ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు రాగా సర్వే చేపట్టారు. ఈనెల 20 లోగా సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ మందా రవిబాబు తెలిపారు.

హాఫ్ మారథాన్‌లో కానిస్టేబుళ్ల ప్రతిభ

రఘునాథపాలెం, డిసెంబర్ 9 : హాఫ్ మారథాన్‌లో ఖమ్మం నగరానికి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు ప్రతిభ చాటారు. ఈసీఐఎల్ రన్ జాతర ఈవెంట్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో హాఫ్ మారథాన్ నిర్వహించారు. ఇందులో నగర కానిస్టేబుళ్లు చామకూరి నరేశ్, మురారి శ్రీకాంత్ పాల్గొని 21 కిలోమీటర్ల మారథాన్‌ను 1:44 గంటల్లో చేధించారు. వీరిని నగర ప్రముఖులు, లకారం రన్నర్స్ గ్రూప్ సభ్యులు సోమవారం అభినందించారు.

ఎస్‌బీఐటీలో స్వాగత వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 9 : నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాలలో సోమవారం మేనేజ్‌మెంట్ విద్యార్థులు స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. మేనేజ్‌మెంట్ విద్యార్థులుగా ఆర్థిక సంబంధమైన వ్యవహారాలపై నిర్దిష్ట వైఖరి కలిగి ఉండాలన్నారు. టెక్నికల్ విద్యతోపాటు మేనేజ్‌మెంట్ కోర్సులకు డిమాండ్ ఉందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో బొమ్మ విద్యార్థుల ఎంపిక

నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం కేటెల్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చి సీఎస్ఈ విభాగంలో 8మంది ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను వైస్ చైర్మన్ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ అభినందించారు.

హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 9 : ఎలిమెంటరీ విద్యలో డిప్లొమా (డీఈఎడీ) ప్రథమ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్‌టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఈవో సోమశేఖరశర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

సర్వజ్ఞలో గ్రీన్ డే వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 9 : నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో సోమవారం గ్రీన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆకుపచ్చని దుస్తులు ధరించి, ఆకుపచ్చని రంగులతో ప్రాంగణమంతా తీర్చిదిద్ది ప్రత్యేకతను చాటుకున్నారు. పచ్చని కూరగాయలు, ఆకుకూరలు తినటం వల్ల ఆరోగ్యంగా ఉంటామని డైరెక్టర్ నీలిమ అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఎర్రుపాలెం, డిసెంబర్ 9: మండలంలోని ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ఆ సంఘం నాయకులు సోమవారం ఎంఈవో బీ మురళీమోహన్‌కు సమ్మె నోటీసు అందజేశారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

కొణిజర్ల: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 9: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా నేటికీ రైతులకు రుణమాఫీ చేయలేదని, షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం, రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నిర్వహిస్తున్న ప్రజావాణిలో తహసీల్దార్ మన్నే ఉషాశారదను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, దూదిగం బసవయ్య, నూతక్కి అప్పారావు, కోటి సుబ్బారెడ్డి, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, డిసెంబర్ 9: బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని కోరుతూ తెలంగాణ రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొంతు రాంబాబు, కొప్పుల కృష్ణయ్య, చెరుకుమల్లి కుటుంబరావు, ఎరమల మాధవరెడ్డి, సంక్రాంతి నర్సయ్య, చల్లా నారాయణ, ఎస్.కే.అఫ్జల్, వడ్డే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు బీ వెంకట్

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 9: దేశంలో, రాష్ట్రంలో కార్పొరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకించే కలిసొచ్చే శక్తులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బీ వెంకట్ అన్నారు. స్థానిక రావి వీరవెంకయ్య భవనంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 18, 19 తేదీల్లో సత్తుపల్లిలో జరిగే జిల్లా మహాసభలకు కేంద్ర, రాష్ట్ర నాయకులు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, వీరయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు మాచర్ల భారతి, మాదినేని రమేశ్, జాజిరి శ్రీనివాస్, మోరంపూడి పాండు, చలమాల విఠల్, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరావు, జాజిరి జ్యోతి, శీలం కరుణ, రామలింగేశ్వరరావు, తిరుపతిరావు, కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు టెలీ మానస్ ప్రోగ్రామ్

వైరాటౌన్, డిసెంబర్ 9: వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులచే విద్యార్థులకు వ్యక్తిగత వికాసం, టెలీ మానస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ఉదయలక్ష్మి, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కావొద్దని తెలిపారు. కార్యక్రమంలో వీఎస్ఆర్.శాస్త్రి, ధనలక్ష్మి, నర్సింహారావు, డి.అనంతరాములు, ప్రిన్సిపాల్ ఎల్.నవీన జ్యోతి, ఈశ్వరరావు, ప్రసాద్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వధర్మక్షేత్రానికి రూ.లక్ష వితరణ

సత్తుపల్లిటౌన్, డిసెంబర్9: మండలంలోని బుగ్గపాడు లోగల శ్రీవిశ్వధర్మక్షేత్ర శివాలయ అభివృద్ధికి సత్తుపల్లి గ్రామానికి చెందిన తుమ్మూరి శ్రీనివాసరావు, స్మిత దంపతుల కుమారుడు, కుమార్తె రాహుల్, వీణసాహితి సోమవారం రూ.1,00,116ను ఆలయ నిర్వాహకులు వెల్లటూరి ప్రసాదాచార్యులకు అందజేశారు. అదేవిధంగా నాగులవంచ మారేశ్వరరావు, శైలజ దంపతులు 600 గ్రాముల వెండిప్లేట్‌ను స్వామివారి పూజకు అందజేశారు.

అసంపూర్తిగా నిర్మించిన కల్వర్టును పూర్తి చేయాలి

బోనకల్లు, డిసెంబర్ 9: మండలంలోని కలకోట నుంచి బ్రాహ్మణపల్లి లింక్ రహదారిపై అసంపూర్తిగా నిర్మించిన కల్వర్టును తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ సీపీఐ జిల్లా సమితి సభ్యుడు తూము రోశన్‌కుమార్, మండల కార్యదర్శి యంగల ఆనందరావు సోమవారం జరిగిన ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వంగాల నాగేశ్వరరావు, మరీదు మల్లయ్య, వంగాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

13న చలో హైదరాబాద్

రఘునాథపాలెం, డిసెంబర్ 9 : సమస్యల పరిషారం కోసం ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లో జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం మంచుకొండలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ పెద్దఎత్తున ధర్నాకు పూనుకున్నట్లు తెలిపారు.

భూలక్ష్మికి నివాళి

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 9: సత్తుపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ అద్దంకి అనిల్ మాతృమూర్తి భూలక్ష్మి ఇటీవల మృతిచెందగా ఆమె దశదినకర్మను సోమవారం నిర్వహించారు. సత్తుపల్లి మండల, పట్టణ బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సుబ్లేడులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 9: మండలంలోని సుబ్లేడులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్, సుబ్లేడు మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో శిలార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పెద్దలు బాబు, శ్యామ్, దయాకర్, వెంకన్న, దేవయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నాగబత్తిని రవికి ఘన సన్మానం

నాగబత్తినిని సన్మానిస్తున్న నిర్వాహకులు

ఖమ్మం, డిసెంబర్ 9: ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం లో ఆదివారం ఘంటసాల 102వ జయం తి సందర్భంగా స్వర సుధ మ్యూజిక్ యూనిట్ వారు నిర్వహించిన ఓహో మేఘమాల సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవిని ఘనంగా సన్మానించారు. స్వర సుధ ముఖ్య సలహాదారులు డాక్టర్ వనం కృష్ణవేణి, సంస్థ అధ్యక్షుడు కొమర్రాజు మాధవరావు, గౌరవాధ్యక్షుడు పారుపల్లి సురేష్, కార్యక్రమ వ్యాఖ్యాత జి.రవీందర్, ఉపాధ్యక్షుడు వీవీ రెడ్డి, బీజేపీ కుమార్, కేవీ రమణ, పిన్నెల్లి యాదగిరి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వనం కృష్ణవేణి మాట్లాడుతూ కళాకారులకు వెన్నుదన్నుగా ఉన్న నాగబత్తిని రవిని సన్మానించుకోవడం కళలకు అందించే నిజమైన గౌరవమని అన్నారు.

దివ్యాంగులను ఆదరించి చేయూతనివ్వాలి

కూసుమంచి, డిసెంబర్ 9: సమాజంలో దివ్యాంగులపై జాలి చూపాల్సిన అవసరం కంటే వారిని ఆదరించి చేయూత నివ్వాలని తహసీల్దార్ కరుణశ్రీ అన్నారు. తొలుత కూసుమంచిలో దివ్యాంగుల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అంజేశారు. ఆటల పోటీలకు సాయాన్ని అందించిన నెల్లూరి వీరభద్రానికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపేందర్, శ్రీను, రేణుక పాల్గొన్నారు.

గంగారం పీహెచ్‌సీ వైద్యురాలిగా స్పందన

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 9: మండలంలోని గంగారం పీహెచ్‌సీ వైద్యురాలిగా డాక్టర్ టీ స్పందన సోమవారం విధుల్లోకి చేరారు. స్పందన గతంలో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్టు వైద్యురాలిగా పనిచేశారు. ఇటీవల జరిగిన వైద్యుల నియామకాల్లో గంగారం పీహెచ్‌సీ వైద్యురాలిగా నియమితులయ్యారు.

శబరిమలై బయలుదేరిన అయ్యప్పస్వాములు

వేంసూరు, డిసెంబర్ 9: 40 రోజులు అత్యంత నిష్ఠ గరిష్ఠలతో అయ్యప్ప మాలధారణ చేసి ఉపవాస దీక్షలు చేపట్టిన అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమలైకు బయలుదేరారు. మండలంలోని లింగపాలెంలో 30 మంది, వేంసూరులో 50 మంది గురుస్వామి చేత యిరుముడి కట్టించుకొని శబరిమలైకు బయలుదేరారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి

వైరారూరల్, డిసెంబర్ 9: మండలంలోని కొండకొడిమలో అయ్యప్ప మాలాధారుల ఇరుముడి కార్యక్రమం సోమవారం జరిగింది. గురుస్వాములు మాలధారులకు ఇరుముడి కట్టారు. మాలధారులు ఇరుముడులు కట్టుకొని శబరిమలై వెళ్లారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు గ్రామ శివారు వరకు వారిని సాగనంపారు. కార్యక్రమంలో దొంతబోయిన వీరభద్రం, దొంతబోయిన ఎల్లయ్య, చంపసాల నాగేశ్వరరావు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎంకప్ క్రీడాపోటీలు

బోనకల్లు, డిసెంబర్ 9: మంగళవారం నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయిలో సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రురావత్ రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో ఉదయం 10:00 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, క్రీడాకారులు హాజరుకావాలని సూచించారు.

చౌకదుకాణాలను బలోపేతం చేయాలి

పెనుబల్లి, డిసెంబర్ 9: చౌకదుకాణాలను బలోపేతం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి డిమాండ్ చేశారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో చౌకదుకాణాల్లో 14 రకాల నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలని కోరుతూ మండలంలోని లంకలపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రేషన్‌షాపుల ద్వారా కేరళ తరహాలో సన్నబియ్యంతో పాటు, 14 రకాల నిత్యవసర వస్తువులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొల్లమందల నర్సమ్మ, హేమవరపు సక్కుబాయి, దుగ్గిరాల నాగమణి, ఆరుమూల చిలక, పోతేనే ఎంకమ్మ, అలివేలు రమణ, నాగమణి, సౌజన్య, కృష్ణవేణి, అఖిల పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖమ్మం రూరల్, డిసెంబర్ 9: మండలంలోని గుదిమళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకవ